క్లుప్తంగా

23న మండల సర్వసభ్య సమావేశం

పాలకవీడు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 23న(గురువారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భూక్యా గోపాల్ అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు నివేదికలతో తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

నారాయణరెడ్డికి ఘన నివాళి



నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలో సీపీఎం నాయకుడు చింతకుంట్ల నారాయణరెడ్డి 11వ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి నగేష్, శ్రీనివాస్‌రావు, రాంమ్మూర్తి, సైదులు, వెంకన్న, ఏసు, శ్రీను తదితరులున్నారు.

పట్టభద్రులకు ఓటర్ స్లిప్‌ల పంపిణీ



ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ

నడిగూడెం : ఈనెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టభద్రులకు బీఎల్‌ఓల ద్వారా ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసినట్లు తహసీల్దారు హేమామాలిని తెలిపారు. మండలంలో 1313 మంది ఓటింగ్‌లో పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు.

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుణ్‌రెడ్డి, నరేష్, నాగిరెడ్డి, రాము, శంకర్‌రెడ్డి, నాగయ్య, నాగిరెడ్డి తదితరులున్నారు.

లక్ష్మీనరసింహస్వామి జయంతి



పూజలు చేస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో నరసింహ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నిరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. కార్యక్రమంలో పూజారులు రెంటాల సతీష్‌శర్మ, కృష్ణశాస్త్రి, దేవాలయం చైర్మన్ మండాది వెంకయ్య, గురుస్వాములు ముత్యాలు, రాము, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, ఎడ్ల అంజన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న శ్రీనునాయక్

మఠంపల్లి : మండలంలోని కిందితండాకు చెందిన గ్రామ యూత్ క్రీడాకారులకు స్థానిక నాయకుడు మాళోతు జ్యోతీశ్రీనునాయక్ మంగళవారం క్రికెట్ కిట్లు, వాలీబాల్, రింగ్ బాల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో యువత వేసవి సెలవుల్లో క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహకంగా క్రీడా కిట్లు అందజేసినట్లు దాతలు తెలిపారు.

తాటి ముంజలకు భలే గిరాకీ

- ఎండ నుంచి ఉపశమనానికి ఆసక్తి చూపుతున్న ప్రజలు
- భారీగా కొనుగోలు.. పెరిగిన డిమాండ్
- జీవనోపాధి పొందుతున్న గీత కార్మికులు

నడిగూడెం : వేసవి తాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు పలు దారులు వెతుక్కుంటున్నారు. ఈ క్రమంలో తాటి ముంజలకు భలే గిరాకీ ఏర్పడింది. ఎండలకు తాటిముంజలు తింటే చలవ చేస్తుందనే నమ్మకంతో ప్రజలు వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో వాటికి డిమాండ్ పెరిగింది. మండల పరిధిలోని బృందావనపురం గ్రామం తాటి ఉత్పత్తులకు ప్రసిద్ధి. 40సంవత్సరాలుగా గ్రామానికి చెందిన దాదాపు 250లకు పైగా గీత కార్మికులు తాటి ఉత్పత్తులపై జీవనాధారం కొనసాగిస్తున్నారు. బృందావనపురం గ్రామం నుంచి వేణుగోపాలపురం, జగన్నాథపురం, కాగితరామచంద్రాపురం తదితర గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట జిల్లాలో ఎక్కడా లేని విధంగా వేల సంఖ్యలో తాటిచెట్లు ఉన్నాయి. ఆ తాటిచెట్ల నుంచి ప్రధానంగా 250మందికి పైగా కల్లు గీత వృత్తిపైనే జీవనాధారం కొనసాగిస్తున్నారు. నిత్యం కనీసం రూ.500లకు పైగా ఆదాయం పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారు. నడిగూడెం, మునగాల, కోదాడ, చిలుకూరు, మోతె, ఖమ్మం జిల్లా కూసుమంచి, నేలకొండపల్లి మండలాలను అనేక మంది ఈ గ్రామానికి వచ్చి మరీ తాటి కల్లు తాగుతుంటారు.



ముంజలు తీస్తున్న గీత కార్మికుడు

ముంజల అమ్మకంతో ఉపాధి..

బృందావనపురానికి చెందిన గీతకార్మికులు ప్రస్తుత వేసవిలో తాటి ముంజలు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. తాటి ముంజల్లో అనేక పోషక విలువలు ఉంటాయని దీంతో చిన్నా, పెద్దా ప్రతి ఒక్కరూ ప్రియంగా తాటి ముంజలను తింటుంటారు. ప్రత్యేకంగా ఈ వేసవి సీజన్‌లో 80 కుటుంబాలు ప్రస్తుత వేసవిలో తాటి ముంజలను ఖమ్మం పట్టణంలో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఆటోల్లో రవాణా చేస్తూ విక్రయించే గీతకార్మికులు రోజుకు రవాణా ఖర్చులు పోను రూ.6వేల ఆదాయం పొందుతున్నట్లు, నేరుగా ముంజలను విక్రయించే గీతకార్మికులు రోజుకు రూ.2వేల వరకు ఆదాయం పొందుతూ ఉపాధి పొందుతున్నట్లు చెబుతున్నారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న తాటి ముంజలు

రోజుకు ఆరు వేలు ఆదాయం వస్తుంది



జిల్లాలో ఎక్కడా లేని విధంగా మా గ్రామంలో వేల సంఖ్యలో తాటిచెట్లు ఉన్నాయి. వంశపారపర్యంగా కల్లు గీత వృత్తిపైనే జీవనం కొనసాగిస్తున్నాము. మా గ్రామంలో దాదాపు 250 కుటుంబాలకు పైగా కల్లు గీత వృత్తే జీవనాధారం. ప్రస్తుత వేసవి కాలంలో తాటి ముంజలను ఖమ్మం పట్టణంలో విక్రయిస్తూ రోజుకూ రవాణా, కూలీల ఖర్చులు పోను రూ.6వేల ఆదాయం పొందుతున్నాం.

– పుట్టా ఆంజనేయులు, గీత కార్మికుడు, బృందావనపురం

ముంజలకు బాగా డిమాండ్ ఉంది



మా గ్రామంలోని తాటివనంలో నా భర్త సహకారంతో తాటిచెట్ల నుంచి ముంజలను తీసిన అనంతరం ఖమ్మంకు వెళ్లి విక్రయిస్తున్నాను. రోజుకు రవాణా ఖర్చులు పోను రూ.2వేల వరకు ఆదాయంతో ఉపాధి పొందుతున్నాం. ప్రస్తుత వేసవిలో తాటి ముంజలకు బాగా డిమాండ్ ఉంది. పోషక విలువలు అధికంగా ఉండడంలో అందరూ ఇష్టంగా కొనుగోలు చేస్తున్నారు.

– పుట్టా నాగమణి, బృందావనపురం

మట్టి తరలింపుపై చర్యలు చేపట్టాలి

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామంలో గల పెద్దచెరువు (ఉత్తరం చెరువు)లో నుంచి కొందరు దళారులు వారం రోజులుగా మట్టిని అమ్మకానికి తరలిస్తున్నారని మంగళవారం గ్రామానికి చెందిన పలువురు వాపోయారు. చెరువులో పెద్ద గుంతలు చేసి మట్టిని తరలించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారనే విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో మట్టిని తరలించకుండా చూడాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



జేసీబీతో మట్టిని తవ్విస్తున్న దళారులు



చెరువులో మట్టిని తరలించడంతో ఏర్పడిన భారీ గుంతలు

ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలపై ప్రగతి విద్యాలయం, శ్రీవాణి పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసినట్లు, వాటి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీడీఓ సోము శ్యాంసుందర్‌రెడ్డి, మండల విద్యాధికారి చత్రునాయక్, హెచ్‌ఎంలు భాస్కర్‌రెడ్డి, సీతారాంరెడ్డి తదితరులున్నారు.



ప్రగతి విద్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ

జెన్ను మృతి విప్లవోద్యమానికి తీరనిలోటు

గరిడేపల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు జలగం జనార్దన్ (జెన్ను) మృతి విప్లవోద్యమానికి తీరని లోటని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మయ్య, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి మేకల కనకారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో జెన్ను 3వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. శత్రువుల దాడులను ఎదుర్కొని విప్లవం కోసం పరితపించాడని అన్నారు. ఫ్యూడల్ భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని అన్నారు. కార్యక్రమంలో మాశెట్టి అంజయ్య, పెద్ద సాంబయ్య, చింతమల్ల అంజయ్య, సైదులు, గండు నగేష్, కామల్ల శ్రీను, జిలకర ముత్తయ్య, పోటు మంగమ్మ, శ్రీహరి పాల్గొన్నారు.



జెన్ను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఆకు పూజలో పాల్గొన్న భక్తులు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పార్వతీకొండానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామీణ మౌలిక వసతుల కల్పనపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు తప్పక కల్పించాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఎం.జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికల ఆక్రమణపై సర్వే

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో వివిధ కులాలకు చెందిన (మున్నూరు కాపు, పద్మశాలి, శాలివాహన, వడ్డెర) శ్మశానవాటిక ఆక్రమణకు గురవుతున్నాయనే ఫిర్యాదులపై మంగళవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ డీఐ సర్వేయర్ వంశీ, మఠంపలి, హుజూర్‌నగర్, గరిడేపల్లి మండలాల సర్వేయర్లు నరేష్, రోజా, భాస్కర్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్మశానవాటికకు హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్వేయర్లు మాట్లాడుతూ.. శ్మశానవాటికల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామస్తులు చేసిన ఫిర్యాదుతో ఆర్డీఓ ఆదేశాల మేరకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు యాదగిరి, కోటయ్య, చింతల వెంకటనారాయణ, బొబ్బా రవీందర్‌రెడ్డి, నాయుడు లక్ష్మయ్య, పెద్దారపు పున్నయ్య, దేవపంగు అచ్చయ్య, రమేష్ తదితరులున్నారు.



సర్వే చేస్తున్న డివిజన్, మండలాల సర్వేయర్‌లు

బ్రహ్మోత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో ఈనెల 22రాత్రి నుంచి 23తెల్లవారుజాము వరకు జరిగే శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ గజ్జె చరమందరాజు తెలిపారు. మంగళవారం మండల తహసీల్దార్ మంగారాథోడ్‌తో కలిసి ఆయన వాహనాల పార్కింగ్, క్యూలైన్లు, వీఐపీ దర్శనాలు, తాగునీరు, వసతులు, భక్తుల రద్దీ తదితర విషయాలపై ఆలయ పాలకవర్గంతో చర్చించారు. ప్రశాంత వాతావరణంలో కల్యాణం జరిగేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఎస్‌ఐ రామాంజనేయులు, ఈఓ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



పార్కింగ్ స్థలాలు పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు, తహసీల్దార్ మంగా రాథోడ్

చెరువుశిఖం ఆక్రమణపై ఫిర్యాదు

మేళ్లచెరువు : మండలంలోని హేమ్లాతండా పరిధిలోని రాఘవాపురంలో గల తోటం చెరువు శిఖం భూమి ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. చెరువు శిఖం భూమిని చెరువు పైభాగంలోని పలువురు మట్టితో నింపి ఆక్రమించాలని చూస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ జ్యోతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టభద్రులు తమ ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 1334మంది ఓటర్లు ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషిచేయాలి

కోదాడ : దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఆదర్శ నేత దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్రీయ విద్యా విధానం అవసరమన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు, పారా సీతయ్య, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, సూర్యనారాయణ, బాల్‌రెడ్డి, బాగ్దాద్, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, సైదిబాబు, ముస్తాఫా, మునీర్, యాకూబ్, జాని తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీదే అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, రాష్ట్ర నాయకులు సాముల శివారెడ్డి, గెల్లి రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులు కావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజానాయక్, జక్కుల శంభయ్య, కారంగుల వెంకన్న, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, నాయకులు జక్కుల మల్లయ్య, ముషం సత్యనారాయణ, వల్లభదాసు కృష్ణ, సైదా మేస్త్రీ, సప్పిడి సావిత్రి, బెంజిమెన్ లక్ష్మల్ల నాగేశ్వరరావు, యోహాన్, అమర్‌నాథ్‌రెడ్డి, కె.పుల్లయ్య, ఎస్.జానయ్య, బి.శ్రీనివాస్, కె.వెంకన్న, బి.సైదులు, లాలు, రాంరెడ్డి, సైదులు పాల్గొన్నారు.



కోదాడ : రాజీవ్‌గాంధీ వర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్ : నివాళులర్పిస్తున్న నాయకులు

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్‌గాంధీ కుటుంబానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని కలకోవలో భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పనస శంకర్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతికతను అభివృద్ధి చేసిన దానిలో రాజీవ్‌గాంధీ పాత్ర ప్రధానమైందన్నారు. భారతదేశ సౌభాతృత్వం, సమగ్రత కోసం అహర్నిశలు కృషిచేసిన వారిలో రాజీవ్‌గాంధీ ముందున్నారని అన్నారు. ఆయన తన ప్రాణాలు పణంగా పెట్టి భారతదేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు దొంగరి అప్పారావు, చిర్రా శ్రీనివాస్, పనస చినశ్రీను, పనస మైసయ్య, బొడ్డుపల్లి శ్రీను, కుడుముల వెంకటేశ్వర్లు, పులి రాంబాబు, జూకూరి ప్రవీణ్, దొంతగాని రవి, సిద్దుల వీరయ్య, పనస తిరపయ్య, జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.



మోతె : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాలలో..

హరిహర క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న హరిహర క్షేత్రం బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు గణపతి పూజ, ఛండీహోమం, మూలమంత్ర హోమం, శివ పార్వతుల కల్యాణం, శ్రీసీతారాముల కల్యాణం, అభిషేకాలు, తీర్థ ప్రసాదాల వితరణ, తదితర కార్యక్రమాలను వేద పండితుల ద్వారా ఘనంగా నిర్వహించారు. అనంతరం రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా ఉగ్రలక్ష్మీనరసింహస్వామి కల్యాణ ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన మంగళవారం గణపతిపూజ, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచణం, మూలమూర్తులకు సప్తకలశ స్థాపన, మత్స్యగ్రాహణము, అగ్నిప్రతిష్టాపన వంటి పూజ కైంకర్యాలను ప్రధాన అర్చకులు ఇనుపకుతికెల నరసింహమూర్తిశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, గ్రామపెద్దల సమక్షంలో కనుల పండువగా నిర్వహించారు. బుధవారం నరసింహ జయంతి సందర్భంగా ఉదయం పలు పూజా కార్యక్రమాలతో పాటు స్వామి వారి కల్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. కోదాడ రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనటు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్‌రావు, కోర్ కమిటీ గౌరవ అధ్యక్షుడు వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి, బెల్లంకొండ ఉపేందర్, వీరేపల్లి నాగేంద్ర ప్రసాద్, భాషబోయిన చిన్నగోపయ్య, యానాల వెంకటయ్య, బూర లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాలా ఆక్రమణతో ఇబ్బందులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణంలోని 16వ వార్డులో 33 ఫీట్ల నాలా గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురికావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా నాయకుడు సలిగంటి వీరేందర్, రైతులు తండు లింగయ్య, దేగల రమేష్ అన్నారు. స్థానిక రైతులు, ప్రజలు మంగళవారం ఆక్రమణకు గురైన నాలా వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాలా ను ఆక్రమించడంతో వరద నీరు పోయేదారి లేక ఇళ్లు, పొలాలు నీట మునుగుతున్నాయన్నారు. నాయకులు నాలాను ఆక్రమించి గోడ కట్టారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారులు హద్దులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాలా నుంచి నీరు వెళ్లక పోవడంతో అధికారులు జేసీబీ సహాయంతో మరమ్మతు పనులు చేపట్టారన్నారు.

ఫఠాన్ హుస్సేన్‌ఖాన్‌కు ఘన నివాళి



హుస్సేన్‌ఖాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఫఠాన్ హుస్సేన్‌ఖాన్ 8వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. హుస్సేన్ ఖాన్ గ్రామాభివృద్ధికి విశేషంగా కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మజీదు కమిటీ చైర్మన్ ఫఠాన్ హఫీజ్‌ఖాన్, సాముల పుల్లారెడ్డి, సీతారాములు, సుధాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, పెద్దహసన్‌సా, బడేసా, నాగుల్‌మీరా, జాన్ బాషా, రాములు, మాజీ సర్పంచ్ చందర్‌రావు, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

భిక్షమయ్యకు నివాళి

గరిడేపల్లి : సీపీఎం నాయకుడు, మాజీ సర్పంచ్ సుందరి భిక్షమయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో భిక్షమయ్య 8వవర్ధంతి సభను బొల్లెపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా ఎత్తిన జెండా దించకుండా అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, నాయకులు తుమ్మల సైదయ్య, బొమ్మకంటి వెంకయ్య, యల్లావుల నారాయణ, సుందరి వీరరాఘవయ్య, సుందరి సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్, శ్రీనివాస్, లక్ష్మయ్య, ధనమూర్తి, సైదులు పాల్గొన్నారు.